క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీఎస్‌సీపీడీసీఎల్-11కేవీ ఆజామాబాద్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏడీఈ విజయభాస్కర్ ప్రకటించారు. రెడ్‌బిల్డింగ్ ఫీడర్ పరిధిలో రామాంతపూర్ పాలిటెక్నిక్ కళాశాల, న్యూ వినాయక్‌నగర్, ఇండియన్ పెట్రోల్ బంక్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు, టూరిస్ట్ హోటల్ ఫీడర్ పరిధిలో ఫీవర్ ఆసుపత్రి, టూరిస్ట్ హోటల్, చప్పల్‌బజార్, బజాజ్ షోరూమ్, కాచిగూడ మెయిన్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో 2.30 గంటల నుంచి 5 గంటల వరకు, సీసీషరఫ్ ఫీడర్ పరిధిలో సీసీషరఫ్ ఆసుపత్రి, భూమన్నగల్లి, రాజేంద్రనగర్ కాలనీ, కాచిగూడ రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాలలో 3 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

విద్యుత్ పునరుద్ధరణ పనులు



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లిలోని సూర్యనగర్‌లో సోమవారం రాత్రి ఓ లారీ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో కరెంటు స్తంభం పడి హైటెన్షన్ వైర్లు తెగిపడ్డాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడటంతో ఎమ్మెల్యే ముఠా గోపాల్ చొరవతో డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజెస్, ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, హౌజ్‌ఫెడ్ డైరెక్టర్ కిషన్‌రావు, ఎం.వీ.జనార్ధన్, ముదిగొండ మురళి, పొన్నాల ప్రవీణ్‌లు సంబంధిత అధికారులతో కలిసి యుద్ధప్రాతిపదికన చెట్లను తొలగింపజేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

సిద్ధమైన రిటర్నింగ్ కార్యాలయం

అంబర్‌పేట్: అంబర్‌పేట సీసీఎల్‌రోడ్డులో ఉన్న అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయాన్ని రిటర్నింగ్ అధికారి కార్యాలయంగా మార్చారు. ఆర్‌ఓగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ కలెక్టర్ అపర్ణ కార్యాలయం ఎన్నికలకు సిద్ధం చేశారు. మంగళవారం కార్యాలయానికి బోర్డులు ఏర్పాటు చేసి విధులు ప్రారంభించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇక్కడి తహసీల్దార్ కార్యాలయాన్ని రిటర్నింగ్ అధికారి కార్యాలయంగా వినియోగించారు. తాజాగా ఈ ఎన్నికలకు సైతం అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయమే వేదిక కానుంది.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మేకపోతుల వెంకటరమణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఈనెల 20న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న కల్లుగీత కార్మిక సంఘం 66 ఏళ్లకు సంబంధించిన సంస్కృతిక సంబరాల పోస్టర్‌ను మంగళవారం ఆ సంఘం అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీరా, తాటి, ఈత ఉత్పత్తులు, సేఫ్టీ మోకులు, సర్దార్‌సర్వాయి పాపన్న జీవిత పోరాట ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. బెల్లంకొండ వెంకటేశ్వర్లు, భూపతివెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, కృష్ణస్వామిగౌడ్, సుధాకర్‌గౌడ్ తదితరులున్నారు.

చేయి తడపనిదే పనవ్వదు !

బుర్ర రాజ్‌కుమార్ ఆరోపణ



ముషీరాబాద్: ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో ఏ పని కావాలన్నా డబ్బులు ముట్టజెప్పాల్సిందేనని బీజేపీ యువ మోర్చా అధికార ప్రతినిధి బుర్ర రాజ్‌కుమార్ ఆరోపించారు. మంగళవారం రాంనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. తహసీల్దార్ కార్యాలయంలో 'సిబ్బంది లంచాలకు అలవాటుపడ్డారని చేయి తడపనిదే ఎలాంటి పనులు జరగడం లేదని' ఆరోపించారు. మరణ ధ్రువీకరణ, బర్త్‌సర్టిఫికెట్, కుల, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఎన్నో రోజులుగా పెండింగ్‌లు పెట్టి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది పేదలు వారికి కావాల్సిన డబ్బులు ఇవ్వకపోతే ఎగతాళిగా మాట్లాడటమే కాకుండా ఫైల్స్ దొరకడం లేదని విచారణ చేపట్టిన తర్వాత ఇస్తామంటూ.. నెలల తరబడి కాలయాపన చేస్తున్నారన్నారు.

సందడిగా బతుకమ్మ



బతుకమ్మ వేడుకల్లో బండారి లత

కాచిగూడ: మున్నూరుకాపు సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారి లత ఆధ్వర్యంలో మంగళవారం కాచిగూడలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడుతూ.. సందడి చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు, బాలికలు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

ఎంఎన్‌లో అంతర్మథనం

- పార్టీ మారే యోచన, పలు పార్టీల సంప్రదింపులు
- దసరా తరువాతే తుది నిర్ణయం

ముషీరాబాద్: బీఆర్‌ఎస్ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు ఎంఎన్ శ్రీనివాస్‌రావులో అంతర్మథనం మొదలైనట్లు కనిపిస్తుంది. బీఆర్‌ఎస్‌లో చేరిన టీడీపీ నేతలు తుమ్మల నాగేశ్వర్‌రావు, మోత్కుపల్లి నర్సింహులు, శ్రీకృష్ణయాదవ్, కూన వెంకటేశంగౌడ్‌లతో పాటు పలువురు నేతలు వివిధ పార్టీల్లోకి వెళ్తున్న క్రమంలో ఎంఎన్ కూడా పునరాలోచన చేస్తున్నట్లు కనిపిస్తుంది.

◆ గత 25 ఏళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు, లేనప్పుడు తెలుగుదేశంలో పనిచేసి హైదరాబాద్ జిల్లా టీడీపీ అధ్యక్షుడి హోదాలో 2018లో కేసీఆర్, తలసాని సమక్షంలో ఆయన బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చి ఐదేళ్లు గడిచినా మధ్యలో పలుమార్లు కేసీఆర్, కేటీఆర్‌లను సంప్రదించిన ఫలితం లేకపోవడంతో నిరాశకు గురయ్యారు. ఎమ్మెల్సీ చివరికి కార్పొరేషన్ చైర్మన్ ఇస్తారని భావించిన దక్కకపోవడంతో తన అనుచరులు, శ్రేయోభిలాషులు ఒకొక్కరుగా తనను వీడుకుంటుపోతున్నారు.



బీఆర్‌ఎస్ నేత ఎంఎన్. శ్రీనివాస్‌రావు

తుది నిర్ణయం తీసుకోవాలని హితవు..

కొద్ది మంది అనుచరులు కూడా ఏదో ఒక తుది నిర్ణయం తీసుకోవడానికి ఇదే చివరి అవకాశమని ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఒక్కసారైనా ఎమ్మెల్యేగా పోటీ చేయాలని తీవ్రంగా ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీనికి తోడు వివిధ పార్టీలకు చెందిన నేతలు ఎంఎన్‌ను తమ పార్టీలోకి రావాలంటూ ఆహ్వానిస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

◆ బీఎస్పీ, కాంగ్రెస్, బీజేపీ, తెలుగుదేశం పార్టీలు ఎంఎన్‌పై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిసింది. నియోజకవర్గంపై మంచి పట్టు ఉన్న నాయకుడు సుదీర్ఘ రాజకీయ అనుభవం, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎంఎన్ శ్రీనివాసరావు తమ పార్టీలోకి వస్తే తప్పకుండా తమ పార్టీకి కలిసి వస్తుందని పలు పార్టీల నేతలు భావిస్తున్నారు.

పండుగ తర్వాతే..

ఈ ఒత్తిడిల నేపథ్యంలో దసరా పండుగ తర్వాతే ముఖ్య అనుచరులు, కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులతో మాట్లాడి తుది నిర్ణయం తీసుకుంటానని వారికి హామీ ఇస్తున్నట్లు సమాచారం.

ఎమ్మెల్యేలకు అభినందనల వెల్లువ..

ముషీరాబాద్: సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీ-ఫారమ్ అందుకుని ముషీరాబాద్ నియోజకవర్గ బరిలో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా దిగుతున్న ముఠా గోపాల్‌కు నియోజకవర్గం ప్రజలు, వివిధ సంఘాల నేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలతో ముంచెత్తారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బోట్టు శ్రీను ఆధ్వర్యంలో పలువురు మంగళవారం ఉదయం ఎమ్మెల్యేను కలిసి ఘనంగా సత్కరించారు. మల్లికార్జున్‌రెడ్డి, రాజమహేందర్‌రెడ్డి, సుబ్బారావు తదితరులున్నారు.



ఎమ్మెల్యే ముఠా గోపాల్, జైసింహలను సన్మానిస్తున్న బోట్టు శ్రీనివాస్

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



రాంనగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సుధాకర్‌గుప్తా ఆధ్వర్యంలో..

రాంనగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సుధాకర్ గుప్తా ఆధ్వర్యంలో సంఘం కార్యదర్శులు సత్యవర్ధన్, సముద్రాల శ్రీనివాస్, ఎం.ఎల్.నారాయణ తదితరులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

◆ రాంనగర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు ఆర్.మోజెస్ ఆధ్వర్యంలో రాంనగర్‌లోని ప్రేయర్ పవర్ చర్చిలో ముఠా గోపాల్ ఘన విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఎమ్మెల్యే కాలేరుకు..



ఎమ్మెల్యే కాలేరుకు శుభాకాంక్షలు చెబుతున్న బర్కత్‌పురకాలనీ ప్రతినిధులు

కాచిగూడ: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా అంబర్‌పేట నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను మంగళవారం బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు ఎల్‌ఐజీహెచ్ కాలనీ రెసిడెట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎస్.శరత్ శ్యామ్ ఆధ్వర్యంలో కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సత్కరించి అభినందించారు. పాడిశెట్టి కిషోర్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాంచందర్, నర్సింగ్‌బాబు, పెంట రమేష్, భీష్మదేవ్, ప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభం..



ఎన్నికల కార్యాలయం ప్రారంభంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి ఎన్నికల్లో పట్టం కట్టనున్నారని ఆ పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేష్ తెలిపారు. మంగళవారం బాగ్ అంబర్‌పేట్ డివిజన్ రెడ్‌బిల్డింగ్ చౌరస్తా వద్ద పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతామన్నారు. ఎన్నికల్లో ప్రతి ఓటరును కలిసి విజయమే లక్ష్యంగా దూసుకుపోతమన్నారు. కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, చంద్రమోహన్, శ్రీరాములుముదిరాజ్, గెల్వయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమంపై అన్ని పార్టీలు విధాన ప్రకటన చేయాలి..

కాచిగూడ: అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ తదితర పార్టీలు బీసీలపై తమ విధాన ప్రకటన చేయాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. జనాభాలో 56శాతం ఉన్న బీసీల సంక్షేమాన్ని విస్మరించే పార్టీలకు ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీల జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ మహాసభ నేతలు ప్రదీప్‌గౌడ్, భాస్కర్, శశాంక్, రవి, మారుతి తదితరులున్నారు.

అంబర్‌పేట్‌లో స్పష్టతలేని హస్తం పార్టీ

అంబర్‌పేట్: ఎన్నికల తేదీ ఖరారై వారం రోజులకు పైగా దాటిన అంబర్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ హడావుడి కనిపించడటం లేదు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి కనీస సంప్రదాయ ఓటుబ్యాంకు ఉంది. క్షేత్రస్థాయిలో కొద్దిపాటి కేడర్ క్రియాశీలకంగా ఉన్నప్పటికీ నాయకత్వ లోపంతో చతికిల పడుతున్నారు. బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలు అధికంగా ఉన్న నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కనీసం దృష్టి సారించకపోవడం శోచనీయం.

నాయకత్వ వైఫల్యం..

- ◆ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సరైన నాయకత్వం లేకపోవడంతో ఆ పార్టీ శ్రేణులు గందరగోళానికి గురువుతున్నారు. పార్టీలో నియోజకవర్గం తరుపున అంతా తానై వ్యవహరిస్తానంటూ.. వ్యవహరించే వి.హనుమంతరావు ఉన్నప్పటికి పార్టీ బలోపేతం కాకపోవడం శోచనీయం.
- ◆ గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతూ.. వస్తోంది. జాతీయ స్థాయి నేతగా వ్యవహరించే వీహెచ్ ఇలాకలో సైతం కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉండటం గమనార్హం.

ప్రతిసారి ట్విస్టే...

- ◆ ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చివరి వరకు టికెట్ పై ఉత్కంఠ నెలకొంటుంది. రాష్ట్ర స్థాయి నేతల నియోజకవర్గాల టికెట్లపై స్పష్టత వచ్చిన అంబర్‌పేట్‌లో మాత్రం చివరి వరకు ఉత్కంఠ నెలకొనడం అనవాయితీగా మారింది.
- ◆ 2018 ఎన్నికల్లో సైతం నాలుగు నుంచి ఐదు మంది టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేశారు. చివరకు నియోజకవర్గానికి చెందిన బీసీ నాయకులు ఆర్.లక్ష్మణ్‌యాదవ్‌కు బీ-ఫారమ్ వరించింది. చివరకు ఆయన నామినేషన్ వేసి చివరి గడువు రోజున ఉపసంహరించరుకోవడం అప్పట్లో సంచలనంగా మారింది.
- ◆ ప్రస్తుతం అంబర్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉంటారా.. లేక పొత్తులు పెట్టుకునే ఇతర పార్టీలకు కేటాయిస్తారా.. అనే అంశాన్ని సైతం తీసివేయలేం.

ఆశావాహుల్లో నిస్తేజం..

- ◆ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించే ఆశావాహుల్లో నిస్తేజం నెలకొంది. టికెట్ కోసం నలుగురు, ఐదుగురు దరఖాస్తు చేసుకున్నప్పటికీ కనీస స్పష్టత ఇప్పటికీ రాలేదు. వి.హనుమంతరావును కాదని అధిష్టానం ఎవరికో ఒకరికి టికెట్ ఇచ్చే సాహసం చేయదని పలువురు భావిస్తున్నారు.
- ◆ వీహెచ్ ఎవరివైపు మొగ్గు చూపుతారో నేటికి అంతుపట్టడం లేదు. సర్వేలో సర్వే అనుకూలంగా ఉన్నా.. బీసీ నేతను వీహెచ్ వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. నాయకుల మధ్య సమన్వయం లేక పార్టీ శ్రేణులు సహితం నిస్తేజానికి గురువుతున్నారని వినికిడి.

రేపు కాలినడకన శబరికి అయ్యప్పలు

అంబర్‌పేట: శ్రీ ధర్మస్థా పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో ఈనెల 19న శబరికి పాదయాత్రతో అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్తున్నట్లు బృందం గురుస్వామి వెంకటేష్‌యాదవ్ మంగళవారం ప్రకటించారు. పాదయాత్ర బృందంతో అయ్యప్పస్వామి దర్శనానికి వచ్చే భక్తులు తమ బృందంలో చేరవచ్చని, ఉచిత భోజనం వసతి కల్పిస్తామని వెల్లడించారు. సికింద్రాబాద్ గణేష్ ఆలయం నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర సుమారు 38 రోజుల పాటు కొనసాగి అయ్యప్ప స్వామి దర్శనానికి చేరుకోవడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు 9989693921.

నిధుల దుర్వినియోగంపై సీబీఐ విచారణ జరపాలి

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర సగర, ఉప్పర సంఘంలో నిధుల దుర్వినియోగంపై సీబీఐ విచారణ జరిపించాలని ఆ సంఘం నేత నీరడి భూపేష్‌సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సీబీఐ అధికారులకు నిధుల దుర్వినియోగంపై ఆయన లేఖను అందజేశారు. అనంతరం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. గత మూడున్నర ఏళ్ల నుంచి జనగణన, దాతల ద్వారా స్వీకరించిన దాదాపు రూ.3 కోట్ల నిధుల దుర్వినియోగమయ్యాయని, ఈ విషయంలో విచారణ జరిపించాలని కోరారు. అధికారులు వెంటనే నిధుల జమ, ఖర్చుల నివేదిక తక్షణమే సమర్పించకపోతే వీరిపై సీబీఐ విచారణ జరిపి, తెలంగాణ సగర సభ్యుల మనోభావాలను దెబ్బతీసే ఈ అంశంపై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ముషీరాబాద్: బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టోలో విద్య, నిరుద్యోగుల అంశం లేకపోవడంపై సీఎం కేసీఆర్ చూపే వివక్షకు నిదర్శనమని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ ఆరోపించారు. రాష్ట్ర కమిటీ సమావేశం మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో రామకృష్ణతో పాటు పీడీఎస్‌యూ జాతీయ నాయకులు నాగేశ్వర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్‌లు మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో స్పష్టంగా పేర్కొనాలన్నారు. విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్, అనిల్, భాస్కర్, సహాయ కార్యదర్శి సాయికుమార్, కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు సుమంత్, మహేందర్, గణేష్, హరీష్, అసూర్, అనిల్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న రామకృష్ణ

వేర్వేరు ఘటనల్లో మృతదేహాలు స్వాధీనం

కాచిగూడ: ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని కాచిగూడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి (45) కాచిగూడ స్టేషన్ రోడ్డు టూరిస్ట్ హోటల్ చౌరస్తాలో మృతిచెంది ఉన్నాడు. కాగా మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం

కాచిగూడ: రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ చిమ్నానాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. యాకత్‌పురా - డబిల్‌పురా రైల్వేస్టేషన్ల మధ్య పట్టాల వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి (55) మృతదేహం లభ్యమైంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలు వెల్లివిరియాలి

చిక్కడపల్లి: ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలు వెల్లివిరియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత హనుమద్దీక్షాపీఠం పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామీజీ అన్నారు. మంగళవారం రాత్రి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయానికి స్వామీజీ వచ్చారు. కోటి హనుమద్ పారాయణ మహాయజ్ఞం రథయాత్రకు అఖండ స్వాగతం లభించింది. తిరుమల తిరుపతి దేవస్థానం, హనుమాన్ దీక్షాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామీజీ అనుగ్రహభాషణం విన్నారు. గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్, బీజేవైఎం నగర మాజీ అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ రామకృష్ణ, లయన్ జీ.కే.రమణ, మురికి గణేష్, ఆలయం వేద పండితులు బుగ్గా లక్ష్మీపతిశర్మ, కె.వెంకటాద్రి, ఆచారి తదితరులు పాల్గొన్నారు.



స్వామీజీ ఆశీస్సులు తీసుకుంటున్న ఎమ్మెల్యే

అన్నపూర్ణేశ్వరీ నమోస్తుతే..

ప్రత్యేక పూజల్లో ప్రజా ప్రతినిధులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: చిక్కడపల్లిలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. నిర్వాహకులు పలస బాలరాజ్‌గౌడ్, కందూరి కృష్ణ, రామకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాత్యాయినిగా..

ముషీరాబాద్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు చారిత్రక ముషీరాబాద్ మహంకాళి ఆలయంలోని అమ్మవారిని కాత్యాయిని దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, టీపీసీసీ కార్యనిర్వహక కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ నియోజకవర్గం అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్‌లు వేర్వేరుగా పాల్గొని అమ్మవారి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తుడు చంద్రమోహన్ అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ దోమల రాజు, ధర్మకర్తలు గంటల రాజు, సహజానంద్ ముదిరాజ్, జెనిగ రామకృష్ణయాదవ్, ఆలయ అర్చకులు చంద్రమౌళి, బీఆర్‌ఎస్ నేతలు ముఠా జైసింహ, నర్సింగ్‌ప్రసాద్, రెబ్బరామారావు, వై.శ్రీనివాస్‌రావు, శివముదిరాజ్, శంకర్‌గౌడ్, కాంగ్రెస్ నేతలు అరవింద్‌యాదవ్, జెనిగ శ్రీనివాస్‌యాదవ్, పెండం శ్రీనివాస్‌యాదవ్, లింగంగుప్తా తదితరులున్నారు.



చిక్కడపల్లిలోని నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ మండపం వద్ద..



మహాగౌరి అలంకరణలో అమ్మవారు



లోయర్ ట్యాంక్‌బండ్ కనకాల కట్టమైసమ్మ..

మహాగౌరి దేవి అలంకరణలో..

అంబర్‌పేట్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా అమ్మవారి ఆలయాలు, మండపాల వద్ద నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అంబర్‌పేట మహంకాళి ఆలయంలో అమ్మవారు మహాగౌరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే..

అంబర్‌పేట మహంకాళి ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరయ్యారు. అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ప్రత్యేకంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు.

కౌమారిగా శారదాంబ..

నల్లకుంట: శారదా శరన్నవరాత్రోత్సవాల్లో మూడో రోజైన మంగళవారం నల్లకుంట శంకరమఠంలో శారదాంబ కౌమారి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న అంబర్‌పేట ఆలయ కమిటీ ప్రతినిధులు

బీసీని సీఎం చేయడమే లక్ష్యంగా..

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అనంతరం సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ అధికారంలోకి రాగానే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ అజయ్ కుమార్ యాదవ్ ప్రకటించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే 44మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ఆయన విడుదల చేశారు. సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ప్రతినిధులు దాసురాం నాయక్, అంసోల్ లక్ష్మణ్, రమానాల లక్ష్మయ్య, వలిగే ప్రభాకర్, ఓరుగంటి వెంకటేశ్వర్లుయాదవ్, డాక్టర్ సురేందర్ పవార్, అంజియాదవ్, తదితరులున్నారు.



అభ్యర్థులతో దాసరి అజయ్‌కుమార్‌యాదవ్

'తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్'..



మాట్లాడుతున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి: తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, వచ్చేది కూడా తమ ప్రభుత్వమేనని ముషీరాబాజ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో ప్రత్యేక బిల్లు పెట్టినప్పుడు తాను పార్లమెంట్‌లో ఉన్నానని, కేసీఆర్ మాత్రం ఆ సమయంలో లేరని ఎద్దేవా చేసారు. మంగళరవారం సాయంత్రం గాంధీనగర్ డివిజన్‌లోని వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎఅండ్‌బి బ్లాక్ అధ్యక్షుడు కృష్ణ, అంజియాదవ్, మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్, గుర్రం శంకర్, చంద్రకళ, శీలం సత్యనారాయణ, సురేష్‌యాదవ్, డీహెచ్ ఉమేష్, కృష్ణయాదవ్, మైకెల్ ప్రసన్న, గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిషేక్‌కెన్నడీ తదితరులున్నారు.

'ముషీరాబాద్‌లో బీజేపీ గెలవడం ఖాయం'



కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్

చిక్కడపల్లి: ముషీరాబాద్ నియోజవర్గంలో కమలం వికసించడం ఖాయమని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం డివిజన్‌లో బీజేపీ నాయకులతో కలసి ఆమె పాదయాత్ర నిర్వహించారు. స్వామివివేకానందనగర్‌తోపాటు పలు బస్తీల్లో పర్యటించిన ఆమె మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రం ద్వారా దేశ వ్యాప్తంగా పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికోసం అమలు చేసిన కేంద్ర సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ఈసారి ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో పాటు రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేసారు. బీజేవైఎం నగర మాజీ నగర అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రత్నసాయిచంద్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, కృష్ణ, ఉమేష్, సత్తిరెడ్డి, నవీన్‌కుమార్, ఆనంద్‌రావు, సుధాకర్ పాల్గొన్నారు.

కొత్త రాజకీయ సంస్కృతిని నెలకొల్పుతాం..

కాచిగూడ: సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త రాజకీయ సంస్కృతిని నెలకొల్పేందుకు సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ కమిటీ కృషి చేస్తుందని ఎస్పీఐ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు బోద్రామోని పురుషోత్తం అన్నారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆవిర్భావ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్.రూస్సీ, ఈ.రాజేష్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి అందించడమే ఎస్పీఐ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా 33 జిల్లాల నుంచి హాజరైన ప్రతినిధులు బోద్రామోని పురుషోత్తంను నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలో 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్పీఐకి బలమైన అభ్యర్థులు ఉన్నారని, ఆయా నియోజకవర్గాల్లో వారు పోటీ చేస్తారన్నారు. సుజాత, ఆదమ్, నరసింహ, రామస్వామి, వెంకట్ స్వామి, సురేష్ పటేల్, సంధ్యారాణి, భానుప్రసాద్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న బోద్రామోని పురుషోత్తం

'మా ప్లాట్లను ఆక్రమించారు'

ఉద్యోగ్ దళిత్ బహుజన్ ప్లాట్ ఓనర్స్ సొసైటీ సభ్యుల ఆరోపణ

కాచిగూడ: కాప్రా పరిధిలోని వంపుగూడలో తాము 40 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన ఇంటి స్థలాల ప్లాట్లను కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కబ్జాచేసి ప్లాట్ల వద్దకు వెళ్తే గుండాలతో చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని 'ఉద్యోగ్ దళిత్ బహుజన్ ప్లాట్ ఓనర్స్ సొసైటీ' ప్రధాన కార్యదర్శి గోపాల్‌రావు, సొసైటీ ప్రతినిధులు కటారి ప్రమీల, రవీందర్‌రెడ్డి, ఎస్.అలీ అజ్గర్, ఏఎస్ఆర్‌కే. ప్రసాద్, సుజాత ఆరోపించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ.. వంపుగూడలో 62 ఎకరాల్లో 706 ప్లాట్లను ఒక్కొక్క ప్లాట్ 300 గజాల చొప్పున 40 ఏళ్ల క్రితం కొనుగోలు చేశామని, 20 ఏళ్ల నుంచి సదరు ప్రజా ప్రతినిధి 706 ప్లాట్లలో 100 ప్లాట్లను తీసుకుని మిగతా 606 ప్లాట్ల ఓనర్లను తమ సొంత ప్లాట్లలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వమే తమకు న్యాయం జరిగేలా చూడాలని, లేదంటే మూకుమ్మడిగా ఆత్మహత్యలే శరణ్యమని ప్రభుత్వానికి విన్నవించారు.



సొసైటీ ప్రధాన కార్యదర్శి గోపాల్‌రావు